# పరిశుద్ధ గ్రంథములోని ప్రవచనముల విచారణ

# (A survey of Biblical Prophecy)

**Translated by**

CLCI BIBLE INSTITUTE

Christianpet - NIDUBROLU

# CLCI BIBLE INSTITUTE
Christianpet - NIDUBROLU

## పరిశుద్ధ గ్రంథములోని ప్రవచనముల విచారణ (రెవ. డేవిడ్ కీని)

(A survey of Biblical Prophecy) (Rev. David Koenig)

**ఉపోద్ఘాతము** (Introduction):-

పరిశుద్ధ గ్రంథములోని ప్రవచనములను సరైన రీతిలో అవలోకనము చేయుటకొరకై ఇందులోని పాఠములు ఉద్దేశించబడినవి. దీనిని ధ్యానించుట ఈ ప్రస్తుత దినములలో ఏంతో అవసరమైయున్నది. కారణమేమనగా పరిశుద్ధ గ్రంథములోని ప్రవచనములను సరిగా అర్ధము చేసుకొనుట ఎంతో కష్టమైయున్నది. అంతేకాకుండ దీని ప్రాముఖ్యత మరొకటి ఏమనగా ఈ దినాలలో విమర్శకులు పరిశుద్ధ గ్రంథములోని ప్రవచనముల నిజ స్వరూపమును త్రోసివేయుచున్నారు. అంతే కాకుండా అనేకమంది ప్రజలు ఈ దినాలలో వారి వారి స్వంత ఉహలతో రకరకాల సొగసులతో ప్రవచనములకు వాఖ్యానాలను చెప్పుచూ నిజమైన ప్రవచన అర్ధాలను వదిలివేయుట కూడా విచారకరం. ఇటువంటి కల్పనా ప్రవచన వాఖ్యానాలను మనము ఖండించాలంటే మనకు ఖచ్చితమైన అర్ధాలతో పరిశుద్ధ గ్రంథ ప్రవచనాలను సరైన రీతిలో అవలోకించుట అవసరమైయున్నది. దీని వలన మన విశ్వాసమునకు వాస్తవమైన గొప్ప విలువ పరిశుద్ధ గ్రంథ ప్రవచనముల ద్వారా పొందుకొనగలము.

ఇందులోని ఒక్కొక్క పాఠాన్ని సరిఅయిన విధముగా అర్ధం చేసుకోవాలంటే వీటి ధ్యానం కొరకు మనము ఉపయోగించు సమయాన్ని అవసరమైతే పొడింగంచవలసి యుండును. అనగా శ్రద్ధతో అవసరమైతే ఎక్కువ సమయాన్ని వినియోగించి వీటిని ధ్యానించ వలసియున్నది. ఈ అంశములో మొత్తం ఐదు భాగములు కలవు. ఒక్కొక్క భాగాన్ని పూర్తిగా ధ్యానించాలంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ తరగతి గంటలు తేలికగా పట్టగలవు. అయితే మీ తరగతి కార్యక్రమ వివరాలను బట్టి ఈ అంశాన్ని ధ్యానించుటకు అవసరమయితే మీ కనుగుణంగా తరగతి గంటలను పెంచుకోనువచ్చు లేదా తగ్గించుకోను వచ్చును.

అయితే ఈ అంశాన్ని ఈ క్రింది పద్ధతి ప్రకారము ధ్యానించుట మంచిదని మా సలహా.

1వ భాగము: **ప్రవచనము యొక్క మూల సిద్ధాంతములు (3 గంటలు)**
2వ భాగము: **క్రీస్తు జననమునకు ముందు నెరవేర్చబడిన ప్రవచనము (3 గంటలు)**
3వ భాగము: **క్రీస్తు ద్వారా నెరవేర్చబడిన ప్రవచనము (4 గంటలు)**
4వ భాగము: **ప్రస్తుత దినాలలో ప్రవచనము నెరవేర్చబడుచున్న విధానము (2 గంటలు)**
5వ భాగము: **క్రీస్తు రెండవ రాకడలో నెరవేర్చబడు ప్రవచనములు (3 గంటలు)**

ఒక నిర్ణీతమైన సమయంలో దీనిని పూర్తి చేయకుండా మీకు సహాయకరముగా ఉండుట కొరకు ప్రతి భాగమును కూడా ఉప భాగములుగా విభజించుట జరిగినది. అయితే ప్రతి భాగములో ఇవ్వబడిన బైబిల్ రిఫెరెన్సులను గూర్చి మీరు తరగతిలో ఎంత ఎక్కువగా సంభాషిస్తారనే దాని మీద కూడా ఒక్కొక్క భాగానికి ఇవ్వబడిన సమయం ఆధారపడియున్నది. కేవలం ఒకే విషయాన్ని గురించి ఎక్కువగా పరిశీలించి విసుగు చెందకుండా మీ ఇష్టప్రకారముగా మరియు మీ అవసరములకు తగినట్లుగా ఒక చక్కని సమయానుకూల పద్ధతిని ఏర్పాటు చేసుకొని ధ్యానించుట మంచిది.

# 1. ప్రవచనము యొక్క మూల సూత్రములు

**మొదటి సమావేశము:-**

## ప్రవచనము

**దే**వుని కొరకు మాట్లాడువానిని ప్రవక్త అందురు. ప్రవక్త అనగా అర్థము "దేవునిచే పిలువబడినవాడు" లేదా "దేవుని యొక్క వాక్కును బయలు పరచువాడు". బైబిల్ ప్రకారం గమనించినట్లయిన ప్రవక్త అనగా "దేవునిచే పిలువబడినవాడు" లేదా "దేవుని కొరకు పిలుచువాడు".

ప్రభువు యొక్క ప్రవక్తలనేవారు రాబోవు సంగతులను ముందుగా తెలియజేసినప్పటికి, బైబిల్ ప్రవచనములు అంతవరకు మాత్రమే పరిమితము కాలేదు. జ్ఞానయుక్తమైన మాట ఏమనగా ఎవరైతే దేవుని యొక్క వర్తమానాన్ని ప్రజలకు అందిస్తాడో అతడే ప్రవక్త. ఇశ్రాయేలీయులను పోనివ్వమని మోషే **ఒక ప్రవక్తగా** ఆజ్ఞాపించినాడు. దావీదు యొక్క పాపమును గద్దించినప్పుడు నాతాను **ఒక ప్రవక్తగా** ఉన్నాడు. ఇశ్రాయేలు దేశమును మారుమనస్సు పొందమని పిలిచినప్పుడు బాప్తీస్మమిచ్చు యోహాను **ఒక ప్రవక్తగా** ఉన్నాడు. మనకు దేవుని వాక్యమును చెప్పునపుడు సంఘకాపరులు మనకు ప్రవక్తలు.

పాపక్షమాపణ మరియు మారుమనస్సు పొందమని ధర్మశాస్త్రము మరియు సువార్తల ప్రకారము బోధించుటయే ప్రవక్తలయొక్క ముఖ్యమైన పని.

అయినప్పటికి ప్రవచనము అనే మాటకు క్లుప్తముగా అర్థము, జరుగబోయేదానిని ముందుగా తెలియజెప్పుటయే అనే మనం భావించవలసియుండును.

## ప్రవచనములోని రకములు

అనేకమైన విషయముల ద్వారా మరియు గొప్ప విశేషమైన పద్ధతులతో బైబిల్ ప్రవచనము ఏర్పడుచున్నది. ప్రవచనము అనేది గొప్ప లేదా చిన్న విషయములకు కూడా అన్వయించవచ్చును. కొన్ని చిన్న ప్రవచనములను పరిశీలిద్దాం. సౌలు తన తండ్రి గాడిదలను కనుగొనునని సమూయేలు ముందుగానే తెలియపరచెను (1 సమూయేలు 9:20). పేతురు చేప నోటిలో నాణెమును కనుగొనగలడని యేసు ముందుగానే చెప్పినట్లుగానే (మత్తయి 17:27), తన శిష్యులు మట్టలాదివారము కొరకు గాడిదపిల్లను కనుగొనగలరని కూడా ముందుగానే చెప్పెను (మత్తయి 21:2) మరియు పరిశుద్ధ గురువారమున పేతురు యోహానులు నీళ్ళ కుండతో ఉన్న మనుష్యును చూడగలరని యేసు ముందుగానే చెప్పినాడు (లూకా 22:8-10). మరొకవిధముగా గొప్ప సంగతులైన జలప్రళయము, యెరూషలేము యొక్క నాశనము, యేసు యొక్క మరణ పునరుత్థానములు మరియు ప్రపంచము యొక్క అంతము గురించి మొదలైన గొప్ప ప్రవచనములు కూడా ముందుగానే తెలియపరచబడినాయి.

ప్రవచనమనేది కొద్ది లేదా ఎక్కువ కాలమునకు వర్తించవచ్చు. పైన ఉదహరించబడిన ప్రవచనములలో అనేకమైనవి, ప్రవచింపబడిన రోజే సంభవించినవి. మరికొన్ని ప్రవచనములు వేల సంవత్సరముల తరువాత సంభవించుటకు ఇవ్వబడినవి. ఉదాహరణకు క్రీస్తు పుట్టుక మరియు రెండవ రాకడ. ఏది ఏమైనా గాని, ప్రవచన నెరవేర్పునకు ఎక్కువ సమయము తీసుకొంటున్నట్లు కనబడినయెడల మనము నిరుత్సాహపడకూడదు.

**హబక్కూకు 2:3; 2 పేతురు 3:3-10 చదువుము.**

క్రీస్తు రెండవ రాకడను గూర్చిన ప్రవచనం గురించి ఎందుకు కొంతమంది ఎగతాళి చేయుచున్నారు? ఈ ప్రవచనముల నెరవేర్పునకు దేవుడు ఎందుకు ఆలస్యము చేయుచున్నట్లు కనబడుచున్నది? ఈ విషయాలను మనం పరిశీలిద్దాం.

ప్రవచనము అనేది కాలానుగుణ నియమముతో కూడినది కావచ్చు లేదా కాలానుగుణ నియమము లేనిదిగా కూడా ఉండవచ్చు. కాలానుగుణ నియమములేని ప్రపచనములు కూడా ఖచ్చితముగా నెరవేరగలవు ఎందుకనగా దేవుడు వాగ్దానము చేసినాడు కాబట్టి. కాలానుగుణ నియమములేని ప్రవచనములకు ఉదాహరణలుగా మనము క్రీస్తు పుట్టుకను, మరణమును, పునరుత్థానమును మరియు రెండవ రాకడను తీసుకొనవచ్చును. కాలానుగుణ నియమములతో కూడిన ప్రవచనములనగా కొన్ని నిర్ణీతమైన నియమములలో ప్రజలు ఉన్నట్లయితే మాత్రమే అవి సంభవించును. దేవునియొక్క ఆశీర్వాదముతో కూడిన వాగ్దానము వచ్చుట లేదా తీర్పుతోకూడిన దండన వచ్చుట అనేది అది పొందుకొనే ప్రజల యొక్క విశ్వాసము లేదా అవిశ్వాసముబట్టి ఆధారపడి ఉండును. ఉదాహరణకు యోనా నీనివే నాశనమును గురించి ముందుగానే తెలియపరచెను. అయితే నీనివే ప్రజలు వెంటనే పశ్చతాపపడినారు కనుక వెంటనే సంభవించబోయే అ తీర్పును దేవుడు తీసివేసినాడు. ఈ కాలానుగుణ నియమములతో కూడిన ప్రవచనములకొరకు యిర్మీయా 18:7-10 మరియు 26:2-6,12-15 వరకు చదువుము. ఈ ప్రవచనములు ఎటువంటి నియమములతో కూడినవి?

నియమములోని మార్పు యొక్క పర్యవసానము ప్రవచన నెరవేర్పు యొక్క విధానము మీద లేదా సమయము మీద ఉండగలదు. షిమ్యోను మరియు లేవి షెకెములో చేసిన క్రూరమైన కార్యమును బట్టి వారి యొక్క గోత్రములు చెదరగొట్టబడునని దేవుడు ముందుగానే తెలియజేసినాడు (ఆదికాండము 49:5-7). అయితే అరణ్య యాత్రలో బంగారు దూడ సంఘటనలో మోషేకొరకు లేవి గోత్రీకులు నిలువబడగా, ఇశ్రాయేలులో వారు చెదరగొట్టబడటమనేది వారికి ఆశీర్వాదముగా మారినది. అనగా యజకులుగా ఇశ్రాయేలు దేశమంతా సేవ చేయుటకు లేవియులు చెదరగొట్ట బడినారు. అయితే షిమ్యోను గోత్రం మాత్రం యూదాలో అదృశ్యమైపోయింది. హిజ్కియా మరియు యోషియా కాలములో జరిగిన మార్పులనుబట్టి యూదా యొక్క నాశనము నిలిపివేయబడినది. 2 దిన వృత్తాంతములు 34:24-33 సరిచూడుము.

బైబిల్ ప్రవచనాలనేవి చాల విధములుగా సంభవింపవచ్చును. అక్షరార్థ భాషలో గాని మరియు అలంకార భాషలో గాని నెరవేరవచ్చు.

కొన్ని ప్రవచనములు కలల పూర్వకంగా మరికొన్ని రాత్రి దర్శన పూర్వకంగా చెప్పబడినవి. ఉదాహరణకు దానియేలు చేత వివరింపబడిన నెబుకద్నెజరు యొక్క “ప్రతిమ కల” (దానియేలు 2వ అధ్యాయము), బేతేలులో యాకోబుకు వచ్చిన “నిచ్చెన కల” (ఆదికాండము 28వ అధ్యాయము), మరియు యోసేపుకు వచ్చిన తన కుటుంబమునకు చెందిన కలలు (ఆదికాండము 37వ అధ్యాయము).

కొన్ని ప్రవచనాలు ప్రవక్త పరవశుడైయున్న స్థితిలో దర్శనపూర్వకముగా ఇవ్వబడినవి. ఉదాహరణలు ‘బిలాము’ (సంఖ్యాకాండము 24:4,15,16), ‘పౌలు’ (అపోస్తలుల కార్యములు 22:17), ‘యోహాను’ (ప్రకటన 1:10). కొంతమంది వారి మనస్సాక్షి ననుసరించి ప్రవచించిరి. ఉదాహరణకుక ‘బిలాము’, ‘సౌలు’ (1వ సమూయేలు 19) మరియు ‘కయిప’ (యోహాను 11:51).

దేవునితో సూటిగా పోరాడి పొందుకొనిన ప్రవచన ఫలితములు గలవు. కుమారుని పొందుకొనే వాగ్దాముడు తనకు కనబడిన ఒక వ్యక్తినుండి అబ్రహాము పొందినాడు. బాప్తీస్మమిచ్చు యోహాను మరియు యేసు యొక్క జననము గురించి ప్రకటించబడినట్లుగా దేవదూతలు కొన్ని ప్రవచన సందేశాలను ప్రకటించినారు. కొన్ని సందర్భాలలో ప్రవచన ప్రేరణకొరకు ఎటువంటి దృశ్యరూపకమైన గుర్తులు ఉండక పోవచ్చు. అనేకమైన ప్రవచనాలతో కూడిన పత్రికలను అపోస్తలులు వ్రాసినప్పుడు, అవి ఎవరైనా వ్యక్తి వ్రాసినట్లుగాని లేక ఉత్తరము వ్రాయించినట్లుగాని కనబడుచున్నవి. పైన చెప్పబడిన ఉదాహరణలన్నిటిలో ఒకే సూత్రము వర్తించినది కాని వివిధమైన పద్ధతులలో చెప్పబడినవి.

**2వ పేతురు 1:19-21 చదువుము.**

ప్రవనము యొక్క మూల సూత్రమేమిటి?

## రెండవ సమావేశము:-

అనేకమైన ప్రవచనాలు సామాన్య అక్షరార్థ భాషలో చెప్పబడినప్పటికిని, మరికొన్ని ప్రవచనములు ఎక్కువగా చిహ్నరూపకముగా ఇవ్వబడినవి.

కొన్ని ప్రవచనములు ముంగుర్తులుగా వైవిధ్యభరితంగా ఉన్నవి. అనగా పాతనిబంధనకు సంబంధించిన ఒక చారిత్రాత్మకమైన వ్యక్తిగాని, సంఘటనగాని, వస్తువుగాని క్రొత్తనిబంధనలోని వ్యక్తికిగాని, సంఘటనకుగాని, వస్తువుకుగాని సాదృశ్యముగా లేదా పోల్చి ముందుగా చెప్పబడుట. ఇది ప్రస్తుతము జరుగుచున్నది. ఎందుకనగా చరిత్ర అంతా దేవుని స్వాధీనములో ఉన్నది కనుక. దేవుడు తన ఉన్నతమైన ప్రణాళిక నెరవేర్పుకొరకు, ఆయన పాతనిబంధన సంఘటనలను క్రొత్తనిబంధన సంఘటనలుగా దృశ్యమగునట్లు ఏర్పాటుచేసెను.

ఆ ముంగుర్తు ఒక వ్యక్తి కావచ్చును. రాజైన దావీదు జీవితములోని అనేకమైన విషయాలు, నిజమైన రాజగు క్రీస్తు జీవితములో ముంగుర్తులుగా ఉన్నవి. అదేవిధంగా యాజకుడై మెల్కీసెదకు, నిజమైన యాజకుడైన క్రీస్తుకు ముంగుర్తు. ఆ ముంగుర్తు ఒక సంఘటన కావచ్చు. ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయుల విమోచన అనేది క్రీస్తు నెరవేర్చిన విమోచనకు మరియు క్రీస్తును మరణమునుండి దేవుడు బయటకు తీసుకొని వచ్చుటకు ముంగుర్తుగా సూచించుచున్నది. ( హోషేయ 11:1, మత్తయి 2:14,15) సరిచూడుము. ఆ ముంగుర్తు ఏదైనా ఒక వస్తువు కావచ్చు. పస్కా గొర్రె పిల్ల, దేవుని గొర్రె పిల్లయైన క్రీస్తునకు ముంగుర్తుగా ఉన్నది.

ప్రతి ప్రవచనము ఒక స్పష్టమైన అర్థమును కలిగి ఉన్నది. అయినప్పటికి అది ఒకటి కంటే ఎక్కువ సందర్భాలలో కూడా నెరవేరుటకు అవకాశము ఉన్నది. ఇశ్రాయేలీయుల విడుదల కొరకు యెషయా ప్రవక్త ప్రవచించినాడు. ఇశ్రాయేలీయులు బబులోను చెఱనుండి తిరిగి వచ్చినప్పుడు ఆ ప్రవచనములో కొంత భాగము నెరవేర్చబడినది. అయినప్పటికీ క్రీస్తు రెండవసారి తిరిగి వచ్చు సందర్భములో మాత్రమే ఆ ప్రవచనము పూర్తిగా నెరవేర్చబడగలదు. మత్తయి 24వ అధ్యాయములో యెరుషలేము యొక్క పతనము మరియు యుగాంతము అనునవి దేవుని తీర్పుకు సంబంధిచినవిగా క్రీస్తు మాట్లాడుచున్నాడు.

ఒక ప్రవక్త తాను ప్రవచించిన ప్రవచనానికి అనుగుణంగా లేదా సాదృశ్యంగా ప్రవర్తించవచ్చును. ఈ ఉదాహరణ కొరకు యిర్మీయా 19; 27:1-11 మరియు యెహెజ్కేలు 4 మరియు 5అధ్యాయాలు చూడుము. పైన చెప్పబడిన బైబిల్ వచనాలలో చెప్పబడిన ప్రవచనాలకు సాదృశ్యంగా ప్రవక్తలు చేసిన పనులు ఏమిటి?

అనేకమైన ప్రవచనాలు సాదృశ్య భాషలో చెప్పబడినవి. ఇది మరి ముఖ్యంగా దానియేలు, యెహెజ్కేలు, జెకర్యా మరియు యోహాను దర్శనాలలో సర్వసాధారణం. ఒక రకమైన సాదృశ్య భాష ఏమంటే అనుదిన వస్తువులు ప్రత్యామ్నాయ ఆత్మీయ సత్యాలుగా ఉండుట. ఉదా:- ప్రకటన గ్రంధములోని దీపస్థంభము సంఘమునకు ప్రత్యామ్నాయాముగా ఉండుట. దానియేలు గ్రంధములోని జంతువులు, రాజ్యములకు ప్రత్యామ్నాయములుగా ఉండుట. ఇంకొక రకమైన సాదృశ్య భాష ఏమనగా, క్రొత్తనిబంధనలోని సంఘటనలను వివరించుటకు పాతనిబంధన జీవితంలోని విషయములను తీసుకొనుట. లేదా పరలోక వస్తువులను వివరించుటకు ఈ లోక జీవితానికి సంబంధించిన విషయములను తీసుకొనుట. ఉదాహరణకు పాతనిబంధన శత్రువుగా చెప్పబడిన బబులోనును, దేవుని ప్రజలు క్రొత్తనిబంధన శత్రువుగా పిలిచినారు. అదేవిధముగా క్రొత్తనిబంధన సంఘ చరిత్రకు సంబంధిచిన సంఘటనలు ఇశ్రాయేలీయుల గతానికి సబంధించిన విషయాలతో వివరింపబడినవి. అదేవిధముగా పరలోకము, యెరూషలేముగాను, పరదైసుగాను లేక పెండ్లి విందుగాను వర్ణింపబడినది.

దీనిలో ముఖ్యముగా మనము గమనించవలసినది ఏమంటే పరిశుద్ధ లేఖనములలో నేర్పబడిన ఈ సాదృశ్య రూపకమైన భాష, ఇతర సాధారణ భాషా పాండిత్యానికి సంబంధినవాటిలో కూడా వివరింపబడినది. ప్రకటన 12:13,14 మరియు మత్తయి 16:18 వచనములను పోల్చి చూడుము. ఇదే విధమైన పోలికను ఆమోసు 9:11,12 మరియు యెషయా 60:3 వచనములతో సరిచూడుము.

## మూడవ సమావేశము:-

నిజమైన ప్రవచనమును సాతాను కూడా అనుకరించి తప్పుడు ప్రవచనమును పంపుచూ ఉంటాడు. నిజమైన దేవుని ప్రవక్తలు తమ ప్రవచనాలలో రాబోవు సంగతులను నూరు శాతం ఖచ్చితముగా చెప్పినారు, కాని వారి యొక్క అంచనాలు కొన్నిసార్లు తప్పినట్లుగా మనము గమనించగలము. అయితే ఒక ప్రవక్తను అతను చెప్పిన ప్రవచానానికి సంబంధించి నిర్ణయాత్మకమైన పరీక్షచేసి తీర్పు చెప్పబోయే ముందు ఆ ప్రవక్త ఇంతకు ముందు ప్రకటించిన దేవుని ప్రవచనములను కూడా మనము గమనించవలసియున్నది. ద్వితీయోపదేశకాండము 18:20-22; యెషయా 8:10,20 వచనములతో సరిచూడుము.

**ద్వితీయోపదేశకాండము 18:18 మరియు హెబ్రీ 1:1,2 వచనములను చదువుము.**

చివరి ప్రవక్త ఎవరు?

ప్రవచనములను వివరించుటకు గతంలో ఉపయోగించబడిన వివిధమైన పద్ధతులను ఈనాడు ఎందుకు ఉపయోగించుటలేదు?

## ప్రవచనమును ఎందుకు చదువవలెను?

1. ప్రవచనము నిజదేవుని యొక్క మహిమను కనపరచుచున్నది. చరిత్ర ఆయన స్వాధీనములో ఉన్నదని మరియు మనము ఆయన మీద మరియు ఆయన యొక్క వాక్యము మీద ఆధారపడవలెనని ఇది మనకు తెలియపరచుచున్నది. యెషయా 41:21-29; 46:9,10; యోహాను 13:10-11 వచనములను చదువుము.

2. నిజ రక్షకుడగు క్రీస్తువైపు ప్రవచనము మనలను నడిపించుచున్నది. లూకా 24:44-45; యోహాను 5:39; 1వ పేతురు 1:10-12; 2వ పేతురు 1:19 చదువుము.

3. ఇంకనూ రాబోవు సంగతుల కొరకు ప్రవచనము మనలను సిద్ధపరచును. మత్తయి 24:32-33 చదువుము.

4. ప్రవచనము మన యొక్క ప్రస్తుత ప్రవర్తనను ప్రభావితము చేయును. 2వ పేతురు 3:11,14 చదువుము.

5. దేవుని వాక్యములోని గొప్ప భాగములను ప్రవచనములు మన ముందుంచగలవు. “పెయినీ బైబిల్ ఎన్‌సైక్లోపీడియా”లో దాదాపుగా 700 వ్యక్తిగతమైన ప్రవచనములను తెలియజేయుచున్నది. బైబిల్‌లో గల 31,124 వచనాలలో 8,352 వచన భాగములు ప్రవచన భాగములకు సంబంధించినవి.

6. బైబిల్ ప్రవచనాలను వాటి యొక్క పూర్వాపర సందర్భములో చదివినట్లయిన మరియు ప్రవచనాలను పరిశుద్ధ గ్రంధము స్వంత పద్ధతి ప్రకారము భాషాంతరము చేయగలిగిన, ఈ దినాలలో ప్రచారములో

ఉన్న కొన్ని తప్పుడు ప్రవచనాలనుండి మనలను మనము రక్షించుకొనుటకు సహాయపడును.

తదుపరి సమావేశాలలో బైబిల్ ప్రవచనాలను మనము నాలుగు తరగతులుగా విభజించి ధ్యానించబోవుచున్నాము.

1. పాతనిబంధనకాలములో నెరవేరిన ప్రవచనములు
2. క్రీస్తు మొదటి రాకడలో నెరవేరిన ప్రవచనములు
3. ఈ దినాలలో నెరవేరుచున్న ప్రవచనములు
4. క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు నెరవేరబోవు ప్రవచనములు

## 2. క్రీస్తు జననమునకు ముందు ప్రవచనము నెరేవేరుట

**నాలుగవ సమావేశము:-**

ప్రవచనమనగా మనము కేవలము క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవ రాకడ గురించి మాత్రమే అని తలంచకుండా పాతనిబంధనలో ఎక్కువ భాగము ప్రవచనములు నెరవేర్చబడినవని మనము గమనించవలెను. పరిశుద్ధ గ్రంథములో క్రీస్తు జననమునకు ముందు చెప్పబడిన 767 ప్రవచనములలో దాదాపు 395 ప్రవచనములు ఇప్పటికే నెరవేర్చబడినవని "పెయినీ" తన గ్రంథములో వ్రాసినాడు. ఈ నెరవేర్చబడిన 395 ప్రవచనములను పరిశీలించిన యెడల అందులో చిన్నవి మరియు గొప్పవి కూడా ఉన్నవి. కొన్ని కొన్ని ప్రవచనాలు పాతనిబంధనలో ఉన్న వ్యక్తుల జీవితాలకు సంబంధించినవిగా కూడా ఉన్నవి. ఉదాహరణకు గిద్యోను విజయము (న్యాయాధిపతులు 7:9-14), మోషేను కలుసు కొనుటకు అహరోను వచ్చుట (నిర్గమ 4:14), దావీదు కుటుంబములో కలిగిన శిక్ష (2వ సమూయేలు 12:10-12). ఇతర ప్రవచనములన్ని కూడా మెస్సీయా వాగ్దానమునకు దారి తీయుచున్నవి. ఉదాహరణకు ఇస్సాకు జననము (ఆది కాండము 17:15-21). ఏమైనా గాని అన్ని ప్రవచనములు కూడా క్రీస్తు రాకడనుగూర్చి సెలవిస్తూ ఉన్నవి. కారణమేమనగా మన ప్రభువు నిజమైన దేవుడు గనుక మరియు ఆయన తన వాగ్దానములను నెరవేర్చు విషయములో నమ్మదగినవాడని మనము ఎరుగుదుము. కాబట్టి మనము గమనించవలసినదేమనగా ఈ అల్పకాల ప్రవచనముల యొక్క నెరవేర్పే రేపు దీర్ఘకాల ప్రవచనముల యొక్క నెరవేర్పుగా మనకు వాగ్దామిచ్చుచున్నవి.

పాతనిబంధన అనేకమైన నెరవేర్చబడిన ప్రవచనములతో నిండియున్నదని మనము ఎరుగుదుము. అయితే ఇవన్ని కూడా మనము ధ్యానించుటకు వీలుకాదు కనుక కొన్ని అతి ముఖ్యమైన ప్రవచనములను మాత్రమే మనము ధ్యానించబోవుచున్నాము. మొదటిగా మనము పితరుల కాలమును పరిశీలిద్దాం.

**ఆదికాండము 6:1-3, 11-18; 2వ పేతురు 2:5; హెబ్రీ 11:7 చదువుము.**

1. ఈ వచనములలో దేవుడు ఏ గొప్ప సంగతులను గురించి సూచించెను?
2. దేవుడు వీటిని సూచించుటకు గల రెండు కారణములు తెల్పుము?
3. ఇందులో చెప్పబడిన ప్రవచనము నెరవేర్చబడినదని మనము ఖచ్చితముగా ఎలాగు చెప్పగలము? 2వ పేతురు 3:3-7 పోల్చిచూడుము.

**ఆదికాండము 9: 18-27 చదువుము (భూమి యొక్క కుటుంబములు).**

1. ఈ ప్రవచనములో శపించబడినది ఎవరు? ఎందుకు? ఏవిధముగా ఈ ప్రవచనము నెరేవేరినది? యెహోషువా 9:21; 2వ దినవృత్తాంతములు 2:17, 18:7-9 పోల్చి చూడుము
2. ఈ ప్రవచనములో ఆశీర్వదించబడినది ఎవరు? ఇది ఏవిధముగా నెరవేర్చబడినది? యెషయా 54:2-5; రోమా 15:20-21 పోల్చిచూడుము.

**ఆదికాండము 12:1-3,7 చదువుము. (అబ్రహాముకు ఇవ్వబడిన వాగ్దానములు)**

1. అబ్రహామునకు ఇవ్వబడిన నాలుగు వాగ్దానములేవి?

2. అవి ఏవిధముగా నెరవేర్చబడినవి?

**ఆదికాండము 15:1-6; 17:15-21; 18:10 చదువుము (అబ్రహామునకు కుమారుని వాగ్దానము)**

1. 15వ అధ్యాయములో ఇవ్వబడిన వాగ్దానముకును మరియు 17,18 అధ్యాయాలలో ఇవ్వబడిన వాగ్దానములకు ఉన్న భేదమేమి?

2. 16వ అధ్యాయములో చెప్పబడిన సంగతులను ఇది ఏవిధముగా అసంపూర్ణముగా విశదీకరించగలదు?

3. ఇది ఏవిధముగా నెరవేర్చబడినది?

4. ప్రత్యేకముగా ఈ వాగ్దానము ఎందుకు విశిష్టమైనది?

**ఐదవ సమావేశము:-**

**ఆదికాండము 15:12-16 చదువుము. (అబ్రహాము వారసులయొక్క భవిష్యత్తు)**

1. అబ్రహాము యొక్క సంతతిని గురించి దేవుడు ముందుగా ఏమి చెప్పినాడు? ఇది ముందుగానే ఎందుకు చెప్పబడినది?

2. చెప్పబడిన దేశముయొక్క పేరు ఎందుకు తెలియజేయలేదని నీవు అనుకొనుచున్నావు?

3. ఈ ప్రవచనము మోషే యొక్క జీవితములో ఎటువంటి పాత్ర వహించినది?

నిర్గమకాండము 12:40-41; అపో.కా 7:5-7,24,25 చదువుము.

**ఆదికాండము 26:3,4 మరియు 28:10-17 చదువుము.**

అబ్రహామునకు దేవునిచేత ఇవ్వబడిన శుభవర్తమాన వాగ్దానములు అతని వారసులైన ఇస్సాకు మరియు యాకోబులకు కూడా మరల ఇవ్వబడినవి.

1. యాకోబు స్వప్నములో చూపబడిన నిచ్చెన యొక్క భావమేమి? యోహాను 1:51 పోల్చి చూడుము.

దేవునితో ముఖాముఖిగా మాట్లాడిన మోషేకు దేవుని ప్రవక్తలలో ఒక ప్రత్యేక స్థానము కలదు (ద్వితీయోపదేశకాండము 34:10). మోషే ప్రవచించిన ప్రవచనాలలో అనేకమైనవి అప్పటికప్పుడు నెరవేర్చబడినవి. ఉదాహరణకు, ఐగుప్తు తెగుళ్ళు - పూరేళ్ళు మరియు మన్నా - కోరహు, దాతాను మరియు అబీరామునకు వ్యతిరేకముగా దేవుని యొక్క తీర్పులు మొదలగునవి. అంతేకాకుండా ఇశ్రాయేలు చరిత్రలో జరుగబోవు మూడు ప్రత్యేకమైన సంఘటనల గురించి కూడా మోషే ప్రవచించినాడు

**ద్వితీయోపదేశకాండము 31:1-6 చదువుము.**

ఇందులో ఏ సంగతి ముందుగా తెలియజేయబడినది?

**ద్వితీయోపదేశకాండము 28:47- 57 చదువుము.**

ఇందులో చెప్పబడిన ప్రవచనము ఏ విధముగా నెరవేర్చబడినది?

**ద్వితీయోపదేశకాండము 30:1- 3 చదువుము.**

ఇందులో చెప్పబడిన ప్రవచనము ఎప్పుడు నెరవేర్చబడెను?

న్యాయాధిపతుల కాలములో అంత ఎక్కువగా ప్రవచనము చెప్పబడలేదు. ఈ కాలములో కేవలము గిద్యోను విజయాలు (న్యాయాధిపతులు 7:9-14), దెబోరా మరియు బారాకు యొక్క విజయం (న్యాయాధిపతులు 4:6,7), సంసోను యొక్క జననం మొదలైనవి ఈ కాలంలో చెప్పబడిన ప్రవచనములు.

రాజులు కాలంలో అనేకులైన ప్రవక్తలను దేవుడు లేపియున్నాడుగాని వారు ప్రవచించిన అనేకమైన ప్రవచనాలు దైవప్రేరిత గ్రంథమైన బైబిల్ పుస్తకాలలో అవన్నియు వ్రాయబడియుండలేదు. ఆ కాలంలో వారి యొక్క ముఖ్యమైన పని ఏదనగా ఇశ్రాయేలు మరియు యూదా దేశ రాజులకు దేవుని వర్తమానములను అందించి వారిని దేవుని చిత్త ప్రకారము సరైన రీతిలో నడిపించుటయే. వీరిలో అత్యంత ప్రాధ్యానత కలిగిన ప్రవక్తలు సమూయేలు, నాతాను, ఏలియా మరియు ఎలీషా. ఈ రాజుల కాలంలో ఇవ్వబడిన అత్యంత ప్రాధాన్యమైన ప్రవచనాలలో అతి ముఖ్యమైనవి దావీదు కుటుంబము నుండి రక్షకుడు వచ్చుట (2 సమూయేలు 7వ అధ్యాయము), ఇశ్రాయేలీయుల రాజ్యము రెండుగా విభజించబడుట (1 రాజులు 11వ అధ్యాయము), ఉత్తర రాజ్యానికి చెందిన వివిధ రాజులు మరియు ప్రభుత్వాలు మరియు అష్షూరు రాజైన సెన్హరీబు నుండి యెరూషలేము విడిపించబడుట (2 రాజులు 20వ అధ్యాయము) మొదలగునవి.

## ఆరవ సమావేశము:-

రాజులకు చెందిన తదుపరి యుగంలో మరియు బబులోను చెరనుండి తిరిగి వచ్చిన పిమ్మట దేవునిచేత ప్రేరేపింపబడి, వారి ప్రవచనాలు రాబోయే తరానికి వ్రాతలో నమోదు చేయుటకొరకు సాహిత్య సంబంధమైన పదునార్గురు ప్రవక్తలను దేవుడు లేపినాడు. అందులో పెద్ద ప్రవక్తలనబడినవారు నలుగురు. వారు యెషయా, ఇర్మీయా, యెహెజ్కేలు మరియు దానియేలు. చిన్న ప్రవక్తలనబడినవారు పండ్రెండు మంది. వీరిలో బబులోను చెరకు ముందు హోషేయా, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు మరియు జెఫన్యా అనువారు బబులోను చెరనుండి విడిపించబడిన తరువాత హగ్గయి, జెకర్యా మరియు మలాకి అనువారిని దేవుడు వాడుకొనెను. వీరి చేత వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన ప్రవచనాలు పరిశుద్ధ గ్రంథములో దాదాపు 200 పేజీలు కలవు. వీరి ప్రవచనాలలో అతి ముఖ్యమైనది మెస్సీయా యొక్క రాకడ అనునది. దీనిని గురించి మనము రాబోయే పాఠాలలో ధ్యానించగలము. పాతనిబంధనలోని వీరి ప్రవచనాలలో ఇప్పటికే నెరవేర్చబడిన కొన్ని ప్రవచనాలను మనము ఇప్పుడు ధ్యానించుదాము.

ఈ ప్రవక్తలలో అనేకమంది ప్రవచించిన ప్రవచనాలలో అతి ముఖ్యమైన క్రీ.పూ 722 సం॥లో అష్షూరీయులచేత ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు రాజ్యం పతనమగుట, యేరూషలేము మరియు దానిలోని దేవాలయము నాశనమగుట మరియు క్రీ.పూ 586 సం॥లో బబులోను చెరకు పట్టబడుట మొదలగునవి.

**మీకా 1:2-16 చదువుము.** ఇందులో ఇశ్రాయేలు దేశము మరియు యూదా దేశము వారి యొక్క

భయంకరమైన విగ్రహారధన ఫలితముగా ఆ రెండు దేశాలు కూడా నాశనము చేయబడుట గురించి ముందుగా తెలియజేయబడినది. ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు దేశము యొక్క ముఖ్యపట్టణము సమరియ. 1 -15 వచనాలలో చెప్పబడిన ఇతర పట్టణాలు దక్షిణ రాజ్యమైన యూదా దేశమునకు సంబంధించన పట్టణములు.

**యెషయా 28:1-4 మరియు 29:1-4 చదువుము.** ఎఫ్రాయిము అనునది ఉత్తర రాజ్యము. అరియేలు అనగా "దేవుని సింహము" మరియు అది యెరూషలేమునకు పెట్టబడిన పేరు.

**ఇర్మీయా 25:11,12 చదువుము.** ఇందులో యూదా దేశము చెరపట్టబడుట ముందుగానే చెప్పబడినది. ఇర్మీయా ప్రవచించిన ఈ ప్రవచనములో ప్రత్యేకత కలిగిన ఆశ్చర్యమైన విషయము ఏమిటి?

క్రీ.పూ 605 సం॥లో యూదా దేశమునుండి ప్రజలు మొదటి జట్టు ఖైదీలుగా చెరకు కొనిపోబడినారు. అదేవిధముగా క్రీ.పూ 537 సం॥లో జెరుబ్బాబెలు నాయకత్వంలో మొదటి జట్టు చెరనుండి తిరిగి యెరూషలేము చేరుట విజయవంతముగా నెరవేర్చబడినది. అదేవిధముగా దేవాలముము క్రీ.పూ 586 సం॥లో నాశనము చేయబడినది మరయు క్రీ.పూ 515 సం॥లో తిరిగి కట్టబడినది.

బబులోను చెరనుండి ప్రజలు తిరిగి వచ్చుటను గురించి కూడా ప్రవక్తలు ముందుగానే తెలియజేసినారు. క్రీ.పూ 720 సం॥లో జీవించిన యెషయా ఈ తిరిగి వచ్చుటను గురించి ముందుగానే ప్రవచించినాడు.

**యెషయా 44:26-45:4 చదువుము.**
ఈ ప్రవచనమంతటిలో ప్రత్యేకమైనది, అద్భుతము మరియు ఆశ్చర్యమైన ప్రవచనము ఏమిటి?

ఈ భాగములో చెప్పబడిన ప్రవచనములు ఎంతో కఠినమైనవిగా ఉన్న కారణముచేత బైబిలును నమ్మని విమర్శకులు, యెషయా గ్రంధము రెండవభాగములో వ్రాయబడిన విషయములు యెషయా ప్రవక్త చేత వ్రాయబడలేదని చెరకు తరువాత జీవించి మరియొకరిచేత వ్రాయబడినవని క్రొత్త సిద్ధాంతమును తయారు చేసినారు.

ఇశ్రాయేలు దేశమే కాకుండా ఇతర దేశాలమీదికి రాబోవుచున్న దేవుని తీర్పును గురించి కూడా ప్రవక్తలు ముందుగానే హెచ్చరించినారు. ఇతర దేశముల మీదికి రాబోవు దేవుని తీర్పును గురించి పట్టీగా ఇవ్వబడిన హెచ్చరికలు యెషయా 13-23, ఇర్మీయా 46-51 మరియు ఆమోసు 1-2 గలవు. ఏదోము దేశము గూర్చిన తీర్పు గురించి ఓబద్యా వ్రాసినాడు. నినివే పతనము గురించి నహూము ముందుగా తెలియజేసినాడు. ప్రపంచ చరిత్రకు సంబంధించన అత్యంత ప్రాముఖ్యమైన మరియు

కఠినమైన విషయాలలో కొన్ని దానియేలు గ్రంథము 2,7,8, మరియు 11వ అధ్యాయాలలో నమోదు చేయబడినవి. 11వ అధ్యాయము అత్యంత ఆశ్చరకరమైనది ఎందుకనగా పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన మధ్యకాలములోని విపులమైన చరిత్రను, అది ఇంకా జరుగక ముందే అందించబడుట. ఇప్పుడు మనము దానియేలు గ్రంథములోని రెండు సామాన్య ప్రవచనములను ధ్యానించబోవుచున్నాము.

**దానియేలు 17:1-7 చదువుము.** ఇందులో క్రీస్తు సమయము వరకు ప్రపంచమును పరిపాలించిన నాలుగు గొప్ప ప్రపంచ రాజ్యాల గురించి తెలుపబడినది.

**సింహము** అనునది బబులోను రాజ్యమునకు సాదృశ్యముగా ఉన్నది. దానియేలునకు అది అన్ని రాజ్యాలకంటె మిక్కిలి మహిమ గలిగిన రాజ్యముగా కనుపించినది. 12వ అధ్యాయములో ఇది ప్రతిమ యొక్క బంగారు తలగా చూపబడినది.

**ఎలుగుబంటి** మాదీయ పారశీక రాజ్యమునకు సాదృశ్యముగా ఉన్నది. ఇది బబులోను రాజ్యమును నెట్టివేసి ప్రపంచ రాజ్యముగా అవతరించినది. భయంకరమైన మరియు కౄరమైన స్వభావము కలిగిన ఎలుగుబంటి వలే ఇది అన్ని దేశాలను మ్రింగి వేసినది.

**చిరుతపులి** మహా అలెగ్జాండర్ యొక్క గ్రీకు సామ్రాజ్యమునకు సాదృశ్యముగా ఉన్నది. ఇది అతి త్వరగా పైకి వచ్చినది కానీ అలెగ్జాండర్ మృతి తరువాత ఇది నాలుగు రాజ్యములుగా విభజింపబడినది.

**భయంకరమైన కౄరమృగము** రోమా సామ్రాజ్యమునకు సాదృశ్యముగా ఉన్నది. క్రీస్తు ఈ లోకమున జన్మించు సమయమునకు రోమా ప్రభుత్వం అధికారములో ఉన్నది. ఈ రోమా సామ్రాజ్యము అత్యంత కౄరముగా అన్ని దేశాలను కూడా నేలకు పడగొట్టివేసినది.

**దానియేలు 8:1-8 చదువుము.** తన జీవితము తరువాత రాబోవు ప్రపంచ సామ్రాజ్యములను గురించి దానియేలు ప్రవక్త ప్రవచించినాడు. 3 మరియు 4 వచనములు పారశీక రాజ్యముద్వారా నెరవేర్చబడినవి. ఇది రెండు రకముల ప్రజలైన మాదీయులు మరియ పారశీకుల ద్వారా నెరవేర్చబడినది. అయితే మాదీయుల మీద పారశీకుల అధిపత్యము ఎక్కువ. 5-8 వచనములు మాసిదోనియా రాజైన మహా అలెగ్జాండర్ సామ్రాజ్యమును వర్ణించుచున్నది. ఈ సామ్రాజ్యము అలెగ్జాండర్ ద్వారా కొద్ది సంవత్సరములలోనే గొప్పగా నిర్మింపబడినను ఆయన ఇంకా 30 సంవత్సరముల వయస్సులో ఉండగనే మృతిచెందడంతో ఆయన రాజ్యం అయన యొక్క నలుగురు సేనాధిపతుల ద్వారా నాలుగు భాగములుగా విభజింపబడినది.

ఏమైనా పాతనిబంధనలో ఈ విధముగా నెరవేర్చబడిన అనేక ప్రవచనాలు, రాబోతున్న రక్షకుని గురించి చెప్పబడిన ప్రవచనములు కూడా నెరవేరగలవని ఇశ్రాయేలు ప్రజలకు వాగ్దానము చేయుచున్నవి. దీనిని గురించి మనము తదుపరి పాఠములో ధ్యానించబోవుచున్నాము.

# 3. క్రీస్తు ద్వారా ప్రవచనము నెరేవేర్చబడుట

## ఏడవ సమావేశము:-

బైబిల్ ప్రవచనముయొక్క ప్రాముఖ్యమైన ఉద్దేశ్యమేమనగా, దేవుని చేత పంపబడిన యేసు క్రీస్తు నిజరక్షకుడని తెలుపుట. క్రీస్తు రాకడను గురించి దాదాపు 100 ప్రవచనములు గలవు. క్రీస్తు పుట్టకుముందు 400ల సంవత్సరముల నుండి కనీసం 4000 సంవత్సరముల ముందు వరకు ఈ ప్రవచన కాలము ఇవ్వబడినది. కాలము గడిచేకొలది ఇంకా అనేకమైన విషయములు మెస్సీయా దృశ్యమునకు కలుపబడి, చివరకు ఆ దృశ్యము పూర్తిగా ముగిసేంతవరకు ప్రవచనములు ఇవ్వబడినవి.

ఈ ప్రవచనములను మనము రెండు విధములుగా ధ్యానింబోవుచున్నాము. మొదటిది, మనము ఎక్కువ సంఖ్యలో వాటిని చదివి మెస్సీయా పరిధికంటే కూడా ముఖ్యముగా వాటి యొక్క నెరవేర్పును గుర్తించుట. తరువాత అత్యంత ప్రాముఖ్యమైన మరియు కష్టమైన ప్రవచనాలను కొన్ని తీసుకొని వాటిని విపులంగా ధ్యానించుట.

ఈ క్రింది ఇవ్వబడిన ప్రవచనములలో ఒక్కొక్క దానియొక్క నెరవేర్పును గుర్తించుము.

క్రీస్తు రాకడకు 1000 సంవత్సరముల ముందే ఇవ్వబడిన ప్రవచనములు.

- అదికాండము 3:15
- అదికాండము 9:26
- అదికాండము 12:3
- అదికాండము 49:9,103:15
- సంఖ్యాకాండము 24:17
- ద్వితీయోపదేశకాండము 18:15

క్రీస్తు రాకడకు ముందు 1000 సంవత్సరముల ప్రాంతములో ఇవ్వబడిన ప్రవచనములు.

- 2వ సమూయేలు 7:13,14
- కీర్తనలు 2:1-3
- కీర్తనలు 16:10
- కీర్తనలు 41:9
- కీర్తనలు 45:6-9
- కీర్తనలు 69:4
- కీర్తనలు 69:9
- కీర్తనలు 69:21
- కీర్తనలు 118:22

క్రీస్తు రాకడకు ముందు దాదాపుగా 700నుండి 400వరకు ఇవ్వబడిన ప్రవచనములు.

- యెషయా 9:1,2
- యెషయా 9:6,7
- యెషయా 11:1-4
- యెషయా 40:3-5
- యెషయా 40:11
- యెషయా 42:1-9

| | |
|---|---|
| యెషయా 49:4-6 | హగ్గాయి 2:6-9 |
| యెషయా 50:4-6 | జెకర్యా 3:8,9 |
| యెషయా 60:1-3 | జెకర్యా 9:9 |
| యెషయా 61:1,2 | జెకర్యా 11:12,13 |
| దానియేలు 7:13 | జెకర్యా 12:10 |
| హోషేయ 11:1 | జెకర్యా 13:1 |
| ఆమోసు 9:11,12 | జెకర్యా 13:7 |
| మీకా 5:2-4 | మలాకీ 4:5,6 |

పైన పేర్కొనబడిన బైబిల్ వచనములు మెస్సీయా ప్రవచనములయొక్క పరిపూర్ణతను తెలియజేయుచున్నవి. ఇశ్రాయేలుకు ఇవ్వబడిన ప్రవచనములో ఎక్కువ విషయములు మెస్సీయా వచ్చు సమయములో ఆయనను గుర్తించుటకు ఉపయోగపడినవి. క్రీస్తు రాకడకు ముందు ఉన్న చీకటి సంవత్సరాలలో వారు ఓపికతోను ధైర్యముతోను ఉండుటకు ఈ ప్రవచనములు నిర్దేశింపబడినవి. దేవుని ద్వారా క్రీస్తు ఈ లోకమునకు పంపబడిన నిజరక్షకుడని ఈ ప్రవచనములు మనకు కూడా తెలియజేయుచున్నవి.

## ఎనిమిదవ సమావేశము:-

22వ కీర్తన క్రీస్తుకు ముందు దాదాపు 1000 సంవత్సరములకు పూర్వము దావీదు చేత వ్రాయబడినది. ఈ కీర్తనలో క్రీస్తు శ్రమల గురించి అత్యంత విపులంగా ప్రస్తావించబడినది.

**కీర్తనలు 22:1-19 చదువుము.** ఇందులోని వచనాలు క్రీస్తు శిలువమీద అనుభవించిన మానసిక మరియు శారీరక వేదనను ప్రత్యక్షముగా వివరించుచున్నవి. దేవునిచేత విడనాడబడుట అనగా నరక వేదనను అనుభవించుటయే.

1. శిలువలో క్రీస్తును దేవుడు విడనాడుట అనునది చూచుటకు ఎందుకు నమ్మశక్యముగా లేదు?
2. ఎందుకు క్రీస్తు శిలువలో దేవుని చేత విడనాడబడినాడు?
3. వచనములు 6-8 క్రీస్తు వేదనలో ఏరీతిగా నెరవేర్చబడినవి?
4. దేవుని శత్రువులు ఈ వచనాలలో వృషభములుగాను, సింహములుగాను మరియు కుక్కలుగాను ఎందుకు పిలువబడినారు?
5. క్రీస్తు మరణ సమయాన్ని 14వ మరియు 15వ వచనాలు ఏవిధముగా చూపగలిగినవి?
6. వచనములు 16 మరియు 18 యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
7. వేదన ఘడియల ద్వారా క్రీస్తు యొక్క విశ్వాసము ఏవిధముగా ప్రకాశించింది?

**కీర్తనలు 22:22-31 చదువుము.**

1. ఈ కీర్తన భాగములో క్రీస్తు యొక్క జీవితములోని ఏ భాగము వర్ణింపబడినది?

**2.** అతనిని సేవించు అతని సహోదరులు మరియ బీజము ఎవరు?

కీర్తనలు 110 అధ్యాయము లోని వచనములలో అనేకమైన ప్రవచనాలు క్రొత్తనిబంధనలో చెప్పబడినవి. అందులో 14 రిఫరెన్సులు దీని గురించే చెప్పబడినవి.

**కీర్తనలు 110 చదువుము.**

1. ఇందులోని మొదటి వచనములో క్రీస్తు వ్యక్తిత్వాన్ని గురించి ఏమి బోధించబడినది? మత్తయి 22:44 చూడుము.
2. ఇందులోని 2 మరియు 3 వచనముల ప్రకారము క్రీస్తు వినియోగించు రెండు రకముల రాజ్యములు ఏమిటి?
3. మెల్కీసెదకు ఎవరు?
4. మెల్కీసెదకు క్రమము చొప్పున క్రీస్తును యాజకుడని ఎందుకు పిలిచినారు? హెబ్రీ 7:1-4,11-14 చూడుము.
5. వచనాలు 5-7లో క్రీస్తు పనిలోని ఏ భాగము వివరించడినది?

## తొమ్మిదవ సమావేశము:-

క్రీస్తు రాకడను తెలిజేయు అతి క్లిష్టమైన ప్రవచనాలలో దానియేలు 9:24-27 ఒకటిగా ఎంచబడినది. **దానియేలు 9:24-27 చదువుము.** ఇప్పుడు మనము ఇందులోని ప్రతి వచనమును ధ్యానించుదాము.

**24వ వచనము**:- ఇందులో చెప్పబడిన 70 వారములు, దేవుని ప్రజల యొక్క ప్రత్యేక ప్రాముఖ్యత కొరకు నియమించబడినవి. వారమనగా ఏడు సంవత్సరములుగా చెప్పబడినవి. అనగా ఈ డెబ్బది వారములు 70×7 = 490 సంవత్సరములుగా చెప్పబడినవి. ఈ డెబ్బది వారములు ముగిసిన పిమ్మట పాపపరిహారము చేయబడుట, ప్రవచనములు నెరవేర్చబడుట, దేవుని పరిశుద్ధ మెస్సీయా అభిషేకించబడుట జరుగగలదు. దీని సారాంశముమేమనగా క్రీస్తుబలియాగమే ఈ ప్రవచనము యొక్క ప్రధాన నెరవేర్పుగా మనకు తెలియుచున్నది.

**25వ వచనము**:- యూదులు బబులోను చెరనుండి క్రీ.పూ 537 సంవత్సరములో యెరూషలేమునకు తిరిగి వచ్చిరి. కాని క్రీ.పూ 444 సంవత్సరములోని నెహెమ్యా కాలము వరకు వారు యెరూషలేము పట్టణము తిరిగి కట్టుటలో విజయము సాధించలేకపోయిరి. నెహెమ్యా యొక్క నాయకత్వము క్రింద అనేక కష్టములు కలుగుచుండగా యెరూషలేము యొక్క గోడలు తిరిగి కట్టబడినవి. 69 వారములు అనగా 69×7=483 సంవత్సరములు, యెరూషలేము గోడలు తిరిగి కట్టబడిన కాలమునుండి అభిషిక్తుడైన క్రీస్తు వచ్చువరకు జరుగు కాలమును తెలుపుచున్నది.

**26వ వచనము**:- మెస్సీయా తన కొరకు తాను చంపబడలేదు కాని, పాపుల కొరకు చంపబడెను.

కారణమేమనగా ఇశ్రాయేలీయులు క్రీస్తును రాజుగా మరియు రక్షకునిగా అంగీకరించుటకు వ్యతిరేకించినారు కనుక రోమా ప్రభుత్వం ద్వారా యెరూషలేము పట్టణము మరియు దేవాలయుము నాశనము చేయబడినది.

**27వ వచనము**:- వెయ్యేండ్ల పరిపాలనను నమ్మువారిలో అనేకమంది ఈ వచనమును మిగిలిన వచన భాగమునుండి వేరుపరచిరి. ఈ వచనములోని "అతడు" అను భాగము అంత్య క్రీస్తునకు సంబంధించినదని నమ్ముటయే కాకుండా, అతడు చివరికాలములో వచ్చి యూదా దేశముతో సమాధానము ఏర్పరచుకొని, మూడున్నర సంవత్సరాల తరువాత అతడు వారిని మోసగించి శ్రమపెట్టునని నమ్ముచున్నారు. ఇటువంటి వివరణ అనవసరమైనది మరియు ఇది మిగిలిన వచనభాగములతో ఏకీభవించకున్నది. ఇక్కడ "అతడు" అను భాగము కూడా ప్రవచన ముఖ్యవిషయమైన క్రీస్తునే తెలియపరచుచున్నది. మూడున్నర సంవత్సరముల సేవా పరిచర్య అనంతరము పాతనిబంధన లోని బలులు ఆచారమునకు ముగింపుగాను, మరియు దేవాలయ తెర చినుగుట సాదృశ్యముగా క్రీస్తు చనిపోయెను. యూదులు తమ బలులు చెల్లించుట కొనసాగించుట ద్వారా క్రీస్తు సమస్త పాపములకొరకు చెల్లించిన విలువను యూదులు తిరస్కరించినారు. వారు దేవునికి అసహ్యము పుట్టించిరి కనుక పర్యవసానముగా రోమనులు యెరూషలేము దేవాలయమును నాశనము చేసిరి. చివరి మూడున్నర సంవత్సరములు అనేది పెంతెకోస్తు తర్వాత సంఘమును ఏర్పాటు చేయుట గురించి మరియు ఇశ్రాయేలీయులకు సువార్త ప్రకటించుటను సూచించుచున్నది.

నెహెమ్యా కాలమును గురించి ఉన్న ఈ సందిగ్ధతలను ఆధారముగా చేసికొని కొందరు వ్యాఖ్యానకర్తలు ఈ డెబ్బది వారములు దేవుడు ఏర్పాటు చేసిన మొత్తం కాలమునకు సంఖ్యా చిహ్నముగా గుర్తించుచున్నారు. అనగా ఏడు వారములు దానియేలు నుండి నెహెమ్యా వరకు ఉన్న కాలమనియు, 62 వారములు నెహెమ్యా నుండి క్రీస్తు వరకు ఉన్న కాలమనియు మిగిలిన ఒక వారము క్రీస్తు కాలమని ఎంచుచున్నారు. ఈ రెండు సంఘటనలలో ఉన్న ముఖ్యవిషయము ఒక్కటే. యెషయా ప్రవచన ప్రకారము యూదులు బబులోను నుండి తిరిగి వచ్చిన వెంటనే మెస్సీయా రాడని యూదులలో కొందరి అభిప్రాయము. యెరూషలేము తిరగి కట్టబడిన తరువాత చాలా కాలమునకు ఆయన వచ్చును. యెరూషలేము తిరిగి కట్టబడుటకు కూడా చాలా కాలము పట్టును. దేవుడు ఏర్పాటు చేసిన ప్రణాళిక ప్రకారము మెస్సీయా వచ్చి పాపక్షమాపణ నిబంధనను పూర్తి చేయును కాని ఇశ్రాయేలీయులలో ఎక్కువ మంది ఆయనను తిరస్కరించి వారి దేశానికి నాశనమును కొని తెచ్చు కొందురు.

మనము మెస్సీయా కొరకు ఎదురు చూచిన సరైన సమయములోనే క్రీస్తు వచ్చును అనునది తేటగా తెలియుచున్నది. ఎందుకనగా దానియేలు ప్రవచనములలోని అక్షరార్థ భావములే దీనికి స్పష్టమైన ఆధారముగా ఉన్నందున క్రీస్తు రాకడ కొరకు గొప్పగా ఎదురు చూచుట. అంతేకాకుండా దానియేలు ప్రవచన ప్రకారము నాలుగవ ప్రపంచ సామ్రాజ్యమైన రోమా పరిపాలనలో ఆయన రాబోవుచున్నాడు.

## పదవ సమావేశము:-

**యెషయా 7:3-17** ఈ వాక్యము ప్రవచనములన్నింటిలోను అత్యంత ప్రసిద్ధమైనది. దైవభక్తి లేని అహాజు అను యూదా రాజు తన శత్రువులు సిరియా రాజైన రెజీను నుండి మరియు ఇశ్రాయేలు రాజైన పెకహు నుండి తప్పించుకొనుటకు అష్షూరీయుల మీద ఆధారపడినాడు. ఈవిషయములో అతడు ప్రభువును నమ్ముకొనుటను తిరస్కరించినాడు. అయితే యెషయా ప్రవక్త అతనికి సహాయము చేయగల ప్రభువు యొక్క అత్యద్భుత శక్తిని ప్రత్యక్షంగా కనపర్చుటకు దేవుని నుండి ఒక ఆనవాలును ఆహాజు రాజుకు చూపించగలనని చెప్పెను. ఆ వేషధారియైన రాజు ఆనవాలు అడుగుటకు నిరాకరించినప్పుడు యెషయా దేవుడే స్వయముగా ఎంచుకొనిన ఒక ఆనవాలును చూపెను. కన్యక గర్భవతియై కుమారుని కనును. బాలుడి పసితనము మాదిరిగా కొద్ది కాలములోనే అహాజు యొక్క శత్రువులు ఓడించబడుదురు. అనగా ఆహాజు ఏదైతే కోరుకొనినాడో అది జరుగును. అయితే తాను ఎవరి మీదైతే ఆధారపడినాడో ఆ అష్షూరురాజు ఆహాజుకు స్నేహితునిగా కాకుండా యూదా దేశమునకు శత్రువుగా వచ్చును.

అనేకమైన ఆధునిక బైబిలు తర్జుమాలు ఈ వచనమును "ఒక యవ్వన స్త్రీ గర్భమును ధరించును" అను అర్థమును ఇచ్చినారు. అయితే మత్తయి 1:23 ప్రకారము క్రీస్తు కన్య గర్భాన జన్మించుట అనే వాక్యమునే ఈ ప్రవచనము సూచించుచున్నది. మత్తయి మరియు లూకా ఇరువురు కూడా క్రీస్తు యొక్క పుట్టుక కన్య గర్భమునుండే అని స్పష్టముగా తెలియజేసినారు. ఈ ప్రవచనము యొక్క ఖచ్చితమైన తర్జుమా మరియు వ్యాఖ్యానమును కనుకొనుటలో మత్తయిలోని వాక్యము మనకు ధృడమైన ఆధారముగా ఎందుకు ఉన్నది?

"ఇమ్మానుయేలు" అనగా హెబ్రీ భాషాంతరమున దేవుడు మనకు తోడు అని అర్థము. ఈ ప్రవచనము క్రీస్తు యొక్క దైవత్వమునే కాకుండా ఆయన యొక్క మానవత్వమును కూడా నిరూపించుచున్నది.

**యెషయా 52:13-53:12 చదువుము.** ఈ వాక్యము బహుళ ప్రసిద్ధి చెందిన పాతనిబంధన ప్రవచనము. ఈ ప్రవచనము క్రీస్తుకు ముందు 700 సంవత్సరముల క్రితమే వ్రాయబడినను, ఇది కేవలము క్రీస్తు యొక్క శ్రమలను మాత్రమే వివరించడం కాకుండా అసలు క్రీస్తు యొక్క మరణ ఉద్దేశ్యమును స్పష్టముగా మరి ఏ ఇతర క్రొత్తనిబంధన వాక్యము వివరించనంత విపులంగా వివరించుచున్నది.

**యెషయా 52:13-15 చదువుము.** ఇందులో క్రీస్తు యొక్క దీనత్వము మరియు ఔన్నత్యము మధ్యగల తారతమ్యమును వివరించుచున్నది.

1. దేవుని సేవకుని ద్వారా ప్రజలు ఆశ్చర్యమును గురికాబడుటకు గల మొదటి కారణమేమి? 14వ వచనమును చూడుము.

2. ప్రజలు దేవుని సేవకునికి భయపడుటకు గల రెండవ కారణమేమిటి? 13 మరియు 15 వచనములను చూడుము.
3. అతడు ఎట్లు అనేక రాజ్యములను చిలకరించును?

**యెషయా 53:1-3 చదువుము.** ఇందులో మనము మెస్సీయా శ్రమల యొక్క ఉద్దేశ్యమును మరియు అర్థమును చూడగలము. పరిశుద్ధ గ్రంథములోని అత్యంత ప్రశస్థమైన మరియు ప్రాముఖ్యమైన వాక్యములలో ఇది ఒకటిగా ఉన్నది. ప్రతి క్రైస్తవ సోదరుడు కూడా ఈ వాక్యమును హృదయపూర్వకముగా తెలుసుకోవాలి.
1. క్రీస్తు శ్రమపడుతున్నాడని ఇశ్రాయేలీయులు ఎందుకు ఆలోచించిరి?
2. ప్రభువు శ్రమలకు నిజమైన హేతువు ఏది?
3. ప్రభువు యొక్క శ్రమలకు కలిగిన ఫలితమేమిటి? 2 కొరింథీ 5:19-21 చూడుము.

**యెషయా 53:7-9 చదువుము.** ఇందులో మనము మెస్సీయా యొక్క మరణమును చూడగలము.
1. ఆ వాక్యభాగములోని 7వ వచనము ఏవిధముగా యేసు యొక్క వేదనను తెలియపరచుచున్నది?
8వ వచనము యొక్క తర్జుమా ఇలాగు చేయవచ్చు. "అతడు నా జనుల యతిక్రమములను బట్టి మొత్తబడెనుగదా, సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను, అయినను అతని తరము వారిలో ఈ సంగతి ఆలోచించినవారెవరు?" ఈ విషయములోని అర్థము ఇశ్రాయేలీయుల యొక్క పాపములకు పరిహారముగా జరిగిన క్రీస్తు మరణ స్వభావాన్ని ఇశ్రాయేలీయులు గుర్తించలేకపోవుట.
2. యెషయా 53:9 లోని రెండు భాగములు ఏవిధముగా నెరవేరినవి?

**యెషయా 53:10-12 చదువుము.**
1. మెస్సీయా మరణము యొక్క ఫలితములేమి? ఎందువలన?

# 4. ఈ దినములలో నెరవేర్చబడిన ప్రవచనము

## పదకొండవ సమావేశము:-

క్రొత్తనిబంధన యుగమైన ఈదినాలలో నెరవేర్చబడిన కొన్ని ప్రవచనములను ఈ భాగములో ధ్యానించుదాం. ఈ ప్రవచనములు ఎంతో ముఖ్యమైనవి ఎందుకనగా అపోస్తలుల కాలములోని విశ్వాసుల జీవితాల మాదిరిగా మన సమయములు మరియు మన జీవితాలు కూడా ప్రభువు యొక్క ఆధీనములో ఉన్నవని ఈ ప్రవచనములు మనకు హామీ ఇచ్చుచున్నవి. అదేవిధముగా మనము గమనిస్తుండగానే నెరవేర్చబడిన ఈ ప్రవచనములు క్రీస్తు రాకడ ప్రవచనముల నెరవేర్పు విషయములో కూడా మనకు హామీ ఇచ్చుచున్నవి.

**మత్తయి 24:4-14 చదువుము.** అంతమునకు ముందు వచ్చు సూచనలు.

1. ఈ సూచనలు ప్రపంచముయొక్క అంతమును చూపుచున్నవా?
2. వీటి అర్థము ప్రపంచము అతి త్వరలోనే నశించిపోవునా? నీ సమాధానమును వివరింపుము?
3. ఈ దినములలో ఈ సూచనలు నెరవేరుచున్నవని చూపు ఖచ్చితమైన ఉదాహరణలు ఇవ్వుము?

అబద్ధ క్రీస్తులు మరియు ప్రవక్తలు;
యుద్ధములు మరియు యుద్ధ సమాచారములు;
కరవులు, అంటు రోగములు మరియు భూకంపములు;
హింసలు; అక్రమములు విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారిపోవుట;
సువార్త లోకమంతటా ప్రకటించబడుట.

2వ తిమోతి 3:1-7 చదువుము. ఇందులో మనము ఆఖరి దినాలలోని పరిస్థితులు ఏవిధముగా ఉండునో చూడగలము. ఇక్కడ పౌలు చివరిదినాలలో ఉండు 19 రకములైన ప్రజల యొక్క వివిధ స్వభాములను పట్టికగా ఇచ్చుచున్నాడు.

1. స్వార్థప్రియులు - ఇతరులకు సహాయము చేయుటకన్నా వారి స్వంత విషయములలో ఎక్కువగా శ్రద్ధ వహించుకొనుట.
2. ధనాపేక్షులు - ఇతరులకు సహాయపడకుండా తమ స్వార్థము చూచుకొనువారు.
3. బింకములాడువారు - ఈనాటి సమాజములో బాగా వ్యాప్తి చెందిన "మేము మొదటి వారము" అనుకొనువారు.
4. అహంకారులు - గర్వముతోను, లెక్కచెయ్యనితనముతోను తమ తోటివారిని క్రిందకు నెట్టివేయువారు.
5. దూషకులు - దేవుని మరియు ఇతర ప్రజలను తమ మాటలతో దూషించువారు.

6. తల్లితండ్రులకు అవిధేయులు - తల్లితండ్రులను లెక్కచేయకుండా సమాజములో వారి యొక్క గౌరమును నాశనము చేయువారు.

7. కృతజ్ఞత లేనివారు - దేవుని యెడల, ఇతర ప్రజల యెడల మరియు తల్లితండ్రుల యెడల కృతజ్ఞత లేనివారు.

8. అపవిత్రులు - ఏవికూడా వీరికి పవిత్రమైనది కావు.

9. అనురాగరహితులు - తల్లితండ్రుల యెడలగాని మరియు పిల్లల యెడలగాని ఎటువంటి ప్రేమ, దయాదాక్షిణ్యములు లేనివారు.

10. అతిద్వేషులు - సమాధానపడనివారు, శాంతించుటకు ఇష్టపడనివారు. (కె.జె.వి బైబిల్ లో ఉన్న "నియమమును ఉల్లంఘించువారు" అనుమాట సరికానిది.)

11. అపవాదకులు - ఈ మాటకు అర్ధము "సాతాను". అపవాదకులు అనగా నిందలు మోపువారు.

12. అజితేంద్రియులు - నిగ్రహము లేనివారు, అస్థిరమైనవారు, ఆగలేని మరియు కాపురములేనివారు.

13. కౄరులు - ఇతరుల విషయములో హింసా పవృత్తి కలిగిఉండువారు, లొంగనివారు.

14. సజ్జన ద్వేషులు - మంచిని చెరుపువారు, ఎంత చెడుచేసినా ఇంకా తృప్తి పడని వారు.

15. ద్రోహులు - తమ స్వంతవారిని స్నేహితులను వంచించి మోస పరచువారు.

16. మూర్ఖులు - చెడ్డపనుల వలన కలుగు ఫలితములకు లెక్కజేయకుండా గ్రుడ్డివారిగా మారి, ఉద్రేకముతో చెడు చేయుటకు పరుగెత్తువారు.

17. గర్వాంధులు - వీరిని ఎవరూ హెచ్చరించలేరు, వారకి "అంతా తెలుసు" అనుకొను అహంకారము గలవారు.

18. దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు - దైవ భయములేకుండా సమాజములోని సుఖవంతమైన జీవితము కొరకు జీవించువారు.

19. పైకి భక్తిగలవారివలే ఉండి దానిని అశ్రయించనివారు - దేవుని కంటే సుఖజీవితమును జీవించుచు, తమ మనస్సాక్షిని సముదాయించుటకు మాత్రము భక్తి ద్వారా ఉపశమనము పొందువారు.

పౌలు ఉదహరించిన ఈ పట్టిక ఈ దినాలలో చాలా కఠినమైన వ్యాఖ్యానము. ప్రస్తుత సమాజములో పైన పేర్కొనబడిన ఒక్కొక్క విషయము ఏ విధముగా కనబడుచున్నదో ఉదాహరణలు ఇవ్వండి.

1. పౌలు ఈ జాబితాను మనకు ఎందుకు ఇచ్చాడో తెలుపు కారణములను రెండింటిని వ్రాయుము.
2. ఆరవ వచనములో చెప్పబడిన విషయములను అనుసరిస్తున్న ఒక తెగకు నూతనమైన ఉదాహరణ ఇవ్వండి?
3. "యెల్లప్పుడు నేర్చుకొనుచున్నను, సత్యవిషయమైన అనుభవ జ్ఞానము ఎల్లప్పుడు పొందలేనివారు" ఈ వాక్యములోని వర్ణనకు, ఈ కాలపు దినములలోని వర్ణన ఎంత వరకు అర్ధమైనది?

**2వ పేతురు 3:3-6 చదువుము.** అంత్యదినాలలో అపహాసకులు.

1. దైవసత్యానికి సంబంధించిన ఏవాక్యమును మరి ముఖ్యముగా ఈ అపహాసకులు తిరస్కరించుచున్నారు?

2. నాలుగు నుండి అరు వరకు ఉన్న వచనములు ఇప్పటి కాలములో ఉన్న ఏ అధునిక సిద్ధాంతమును గుర్తుకు తెచ్చుచున్నది?

## పండ్రెండవ సమావేశము:-

2వ థెస్సలొనికయులకు 2:1-12 చదువుము. క్రీస్తు విరోధి బయలు పరచబడుట.

అనేకమంది ప్రజలు భావించేదేమంటే క్రీస్తు విరోధి అనునతడు చరిత్ర అంతమందు పాలస్తీనాలో ఉన్న యూదుల కొరకు వచ్చు ఒక మనుష్యుడని నమ్ముచూ ఉన్నారు. కాని, ఈ విషయమును మరియు సంఘచరిత్రో పోల్చిచూచినప్పుడు ఈ ప్రవచనము నెరవేరబడుచూ ఉన్నదని, క్రీస్తు విరోధి బయలు పరచబడు సమయము వచ్చేయున్నదని గ్రహించగలము.

1. క్రీస్తు విరోధి ఎక్కడ పరిపాలించును?

2. అతడు తనకు తానే ఏవిధముగా ఈ అధికారమును సంపాదించును? 4వ వచనమును చదువుము

3. అతడు ఏ విధముగా వర్ణించబడెను?

4. అతనియొక్క కార్యముల వలన కలుగు ఫలితము ఏమి? 3వ వచనమును చదువుము.

5. అతని శక్తి ఎప్పటినుండి ప్రారంభమాయెను? 7వ వచనమును చదువుము.

6. అది ఎప్పటికి అంతమగును? 8వ వచనమును చదువుము.

7. అతడు తన కార్యములను ఏ రీతిగా సమర్థించుకొనును? 9వ వచనమును చదువుము.

సంఘచరిత్ర ద్వారా మనము తెలుసుకొనుదేమనగా ఈ విషయములు ఇంతకు ముందే చెప్పబడినవి, ఇందులో కొన్ని ప్రవచనములు ఇప్పటికే నెరవేరినవి. ఇప్పటికే క్రీస్తు సంఘములో దైవ శాసనములను చేయు అధికారము మాకు కలదను ఒక శక్తి ఏర్పడుచూ ఉన్నది. ఏ విషయమైనా గాని ఈ శక్తి నిషేధించినట్లయిన, దానిని దేవుడు నిషేధించకపోయిననూ అది పాపముతో సమానమేనని వారందురు. మన స్వంత కార్యములను బట్టికాక, విశ్వాసము ద్వారా మాత్రమే మనము నీతిమంతులుగా తీర్చబడుదుమనే సిద్ధాంతమును ఇప్పటికే ఈ శక్తి కొట్టివేసినది. అద్భుతమైన స్వస్థతలను, అశ్చర్యకార్యములను మరియు దర్శనములను ఈ శక్తి సమర్థించుచున్నది. క్రైస్తవులకు వ్యతిరేకమైన ఈ శక్తే పోపుల పరిపాలన. వారి అధికారమును నిలువబెట్టు కొనుటకును, ప్రొటస్టంట్ సంస్కర్తల బాధలను తప్పించుకొనుటకును, 1945 లో ట్రెంట్ పట్టణములో ఒక మహా సభను ఏర్పాటు చేసి వారి యొక్క సిద్ధాంత బోధల ఆవశ్యకతను గూర్చి వివరించినారు. దీనికే ట్రెంట్ మహాసభ అని పేరు. ఈ ట్రెంట్ మహా సభలో వారు బైబిల్ యొక్క అతి ముఖ్యమైన సిద్ధాంతములను కొట్టివేసి, వారి సిద్ధాంతములే అందరు పాటించవలసిన ఖచ్చితమైన సిద్ధాంతములని తేల్చినారు. అనగా ఈ మహాసభలో వారు తీర్మానించినది ఏమంటే దేవుని సిద్ధాంతమును పరిశుద్ధగ్రంథ వాక్యమొక్కటే స్థిరీకరించలేదని, దానితో కూడా సంఘ సంప్రదాయ బోధలు, పోపుల తీర్మానాలు, ఆంక్షలు మరియు చర్చి కౌన్సిల్ తీర్మానాలు

కూడా అవసరమని తీర్మానించిరి. ఆది అపోస్తలుల కాలములోని అబద్ధ బోధకుల సమయమునుండే ఈ పోపుల ఆధిపత్యము అనే సంస్కృతి ప్రారంభమైనది. సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాషగల వారుకి శిక్షను పొందుటకై దేవుడే ఇటువంటి వారియొక్క చర్యలను అనుమతించినాడు.

**1 తిమోతీ 4:1-5 చదువుము.** సంఘము చెడిపోవుటను గూర్చి తదుపరి హెచ్చరికలు.
1. దయ్యముల సిద్ధాంతములకు వ్యతిరేకముగా సంఘము నకు ఇవ్వబడిన రెండు హెచ్చరికలు ఏమిటి?
2. క్రీస్తు విరోధి గుణ లక్షణమును సూచించే పోపుల యొక్క సిద్ధాంతములను మరియ చరిత్రను తెలుపు ఉదాహరణలను ఇమ్ము? ( దీని కొరకు సంఘచరిత్ర పుస్తకమును, పోపు ఆధిపత్యము యొక్క నిర్ణయములు, చట్టములు తెలుపు పుస్తకములు లేదా దానికి సమానమైన పుస్తకములను చూడుము.)

టీచరు తరగతి కొరకు ఇంకా కొన్ని ఉదాహరణలు సిద్ధము చేయవచ్చును.

పరిశుద్ధ గ్రంథములోని చివరి పుస్తకమైన ప్రకటన గ్రంథములోని అనేక భాగములు క్రీస్తు రాకడను గూర్చి తెలుపుచున్నప్పటికి, పరిశుద్ధ గ్రంథములోని అనేక పుస్తకములు క్రీస్తు రాకడకు ముందున్న సంఘపరిస్థితుల గురించే ఎక్కువగా తెలుపుచున్నవి. యుగాంతమునకు ముందున్న సంఘస్థితిగతలు కాకుండా క్రొత్తనిబంధన కాలపరిమితిలో నెలకొని ఉన్న సంఘస్థితిగతులను గూర్చి తెలుపుచున్నవి. ఇక్కడ ప్రకటన 20 అధ్యయములోని ఒకే ఒక ముఖ్యవాక్యభాగమును గమనిద్దాం. ఈ వాక్యభాగమును పోల్చి చూచుట ద్వారా వెయ్యేండ్ల పరిపాలన అని పిలువబడుచున్నది కేవలం క్రీస్తు రాకడ తరువాత వచ్చు కాలభాగము కాదని, క్రొత్తనిబంధన కాలపరిమితికి ఇది అనుగుణ్యమైనదని మనము చూడగలము.

**ప్రకటన 20:1-6 చదువుము.** 1 నుండి 3 వచనములు క్రొత్తనిబంధన నియమిత కాలమంతటిలోని సాతానుని స్థితిని తెలుపుచున్నది.

క్రీస్తు యొక్క మరణ పునరుత్థాన మరియు ఆరోహణము ఫలితముగా సాతానుడు ఏ విధముగా కట్టడి చేయబడినాడంటే, క్రీస్తును సేవిస్తున్న అన్య దేశాల వారిని దేవుని యొక్క సువార్తను విననివ్వకుండా మరియు విశ్వసించనివ్వకుండా సాతానుడు నిరోధించలేక పోయినాడు. సాతానుని మీద పొందిన ఈ గొప్ప విజయమును క్రీస్తు పాతాళమునకు దిగుట ద్వారా తెలియజేసినాడు. ప్రపంచమంతా సువార్త వ్యాపించకుండా ఆపుటకు సాతానుకి శక్తి లేదు. కాని ప్రపంచ అంతము సమీపించే కొలది సాతాను బంధవిముక్తుడగును, అనగా మరల ప్రపంచ దేశాలవారు సాతానుని సేవించుట మొదలు పెట్టుదురని అర్ధము. ఒక్క సారి మనము ప్రపంచ దేశాల పరిస్థితిని గమనించిన ఐరోపా ఖండములోని క్రైస్తవ దేశాలుగా పిలువబడుచున్న దేశాలు విగ్రహాలను ఆరాధించేవారుగా మారుచున్నారు, మరియు ఆసియా ఖండములోని దేశాలు సువార్త ప్రకటన పరిచర్యకు తలుపులను మూసివేసినాయి. అనగా సాతాను బంధవిముక్తుడయిన కాలములో మనము ఇప్పుడు ఉన్నామని దీని భావము.

**సాతాను బంధించబడుటను గూర్చి వివరిస్తున్న ఈ క్రింది వాక్య భాగములను చదువుము. యోహాను 12:31,32; లూకా 10:18; యోహాను 16:11; హెబ్రీ 2:14; 1 పేతురు 3:18,19; కొలస్సి 2:15; 1యోహాను3:8.**

ప్రకటన 20:4-6లోని వాక్య భాగము క్రొత్త నిబంధన కాలపరిమితిలో పరలోకములో ఉన్న ఆత్మల యొక్క స్థితిని గూర్చి వివరించుచున్నది. ''మొదటి పునరుత్థానము'' అనగా శరీర సంబంధమైన పునరుత్థానము కాదు. ఇది క్రీస్తుతో కూడా సంతోషించు విశ్వాసుల ఆత్మల యొక్క మరణమునకు మరియు అంత్యదినమైన శరీర పునరుత్థానమునకు మధ్యనున్న జీవితము.

రెండు రకములైన పునరుత్థానము గురించి బైబిలు విశదీకరించుచున్నది. యోహాను 5:24-28 వాక్యభాగములో రెండు రకములైన పునరుత్థానము గురించి యేసు ఏమి మాట్లాడినాడో గమనించండి. మొదటి పునరుత్థానమనగా ఆత్మ స్వరూపిగా మార్పు చెందుట అనగా క్రీస్తు వాక్యమును విశ్వసించు క్షణమునుండి ప్రారంభమయ్యే నూతన అనుభవము. క్రీస్తుతో కూడా జీవించుట అనునది విశ్వాసి ఈ జీవితములోనే కాకుండా మరణము తదుపరి కూడా దీనిని కొనసాగించగలడు (లూకా 23:43). రెండవ పునరుత్థానమనగా (యోహాను 5:28,29) శరీర పునరుత్థానము. ప్రతి ఒక్కరు అనగా విశ్వాసులు అవిశ్వాసులు కూడా ఈ రెండవ పునరుత్థానములో పాలుపంచుకొందురు.

ఇటువంటి వాఖ్యానము బైబిలులోచెప్పబడిన వాక్య భాగములకు సరైన పోలికగా అతుకుటలేదని కొందరు అనుకొనుచున్నారు. అయితే పరిశుద్ధ గ్రంధములోని వెయ్యేండ్ల పాలన వాక్యభాగముల గురించి చెప్పబడుచున్న వివరణ, లేఖనములలో బయల్పరచబడిన పరిశుద్ధాత్మ యొక్క స్వంత వివరణగా మనము గమనించవలసి యున్నది. అమోసు 9:11-15 లో చెప్పబడిన వివరణను అపోస్తలుల కార్యములు 15:16-18 భాగములో ఉన్న వివరణతో పోల్చి చూడుము. క్రొత్తనిబంధనలోని పౌలు సువార్త పరిచర్య నియమిత కాలమునుండే వెయ్యేండ్ల పరిపాలన వాక్యభాగములు నేరవేరుచున్నవని పరిశుద్ధ గ్రంధము తానే వివరించుటను గూర్చి మనము అర్ధము చేసుకొనవలసియున్నది. ఇశ్రాయేలు దేశము గురించి మరియు యూదులకు పోల్చబడుచున్న వెయ్యేండ్ల పాలనను, దేవుని నిజ ఇశ్రాయేలీలయులైన మొత్తము క్రైస్తవ సంఘవిశ్వాసులందరికి నిజముగా ఇది వర్తిస్తున్నది.

## 5. క్రీస్తు రాకడలో నెరవేరబోవు ప్రవచనము

### పదమూడవ సమావేశము:-

క్రీస్తు రెండవ రాకడను గూర్చిన ముఖ్యభాగము, యేసు చనిపోయే కొద్ది కాలము ముందు ఒలీవల పర్వతముమీద చేసిన బోధలో చెప్పబడినది. ఇది మత్తయి 24, మార్కు 13 మరియు లూకా 21 అధ్యాయములలో చెప్పబడినది. ఈ మూడింటిలో కూడా మూడు రకాలైన భాగములు కలవు.

1. "అంతము యొక్క ముఖ్య సూచనలు" ఇవి అపోస్తలుల కాలములో మొదలై క్రొత్త నిబంధన కాలమంతటా కూడా జరుగుచున్నవి. మత్తయి 24:1-14; మార్కు 13:1-13; లూకా 21:5-19 పోల్చుము.

2. క్రీ.పూ 70లో యెరూషలేము పతనమునకు సంబంధించిన ఒక ముఖ్యభాగము కూడా ఇందులో ప్రస్తావించబడినది. మత్తయి 24:15-26; మార్కు 13:-14-23;క లూకా 21:25-36 పోల్చుము.

3. క్రీస్తు రాకడను గూర్చి మరియు ప్రపంచము యొక్క అంతమును గూర్చిన మరియొక భాగము కూడా ఇందులో వ్రాయబడినది. మత్తయి 24:27-44; మార్కు 13:24-37; లూకా 21:25-36 పోల్చుము.

క్రీస్తు రాకడను గూర్చిన అతి ముఖ్యమైన భాగములను పైన చెప్పబడిన వాక్యభాగములు మనకు అందించుచున్నవి.

× క్రీస్తు రాకడను గూర్చిన ప్రత్యక్షమైన అనవాలు ఈనాడు ప్రపంచమంతటా కనబడుచున్నవి.
× క్రీస్తు కొరకు విశ్వాసులందరు భక్తిహీనులనుండి ప్రత్యేకపరచబడుదురు.
× ప్రస్తుత విశ్వము యొక్క స్వరూపము మొత్తము నాశనము చేయబడును.

1. క్రీస్తు తిరిగి వచ్చుటకు బాహాటముగా కనిపించు కొన్ని నిదర్శనములు ఏవి?
2. గమనించండి, పరిశుద్ధ గ్రంథము ఏడేండ్ల పెండ్లివిందు రహస్యము గురించి ఏమి చెప్పడంలేదు.
3. క్రీస్తు తిరిగి వచ్చుటను గూర్చిన సమయమును మనకు ముందుగా ఎందుకు తెలియపరచబడలేదు?
4. ఏవిధముగా దేవుని ప్రజలు ఒకటిగా సమకూర్చబడుదురు?
5. పైన చెప్పబడిన ఈ సంగతులకు ఒక క్రైస్తవుడు ఏ విధముగా ప్రతిస్పందించగలడు?
6. ఈ బోధలయొక్క ముఖ్య ఉద్ధేశ్యము మరియు ఉపయోగములేవి?

క్రీస్తు యొక్క రాకడకు సంబంధించిన ఇతర వచనములన్ని కూడా యేసు బోధించిన ఈ సంగతులకు కేవలము ప్రాథమికమైన వ్యాఖ్యానములు మాత్రమే. ఈ ఇతర వచనములన్ని యేసుక్రీస్తు



అందించిన

ఈ ముఖ్యమైన బోధకు కేవలము మరికొంత సమాచారమును మాత్రమే కలుపుచున్నవి.

**1 థెస్సలోనీకయులకు 4:13-18 చదువుము.** ఇక్కడ పునరుత్థానము మరియు విశ్వాసులందరిని సమకూర్చబడుటను గూర్చి చెప్పబడినది.

1. "క్రీస్తునందు నిద్రించినవారిని దేవుడు వెంటబెట్టుకొని వచ్చును" అనగా అర్థమేమి?
2. క్రీస్తు ప్రత్యక్షతలో విశ్వాసులందరు ఒకటిగా సమకూర్చబడబోయే ముందు ఖచ్చితముగా జరుగబోయే సంఘటన ఏమిటి?
3. భూమిమీదకు ఆయనను ఆహ్వానించుటకు ఎవరు ఆయనను కలుసుకొందురు?

కొంతమంది తప్పుగా బోధించునట్లుగా క్రీస్తు యొక్క ఆగమనము మరియు ఏడేండ్ల పెండ్లివిందు రహస్యముగా ఉండునని ఈ వచనము ఏమాత్రము చెప్పడంలేదు. ఇక్కడ ఉపయోగించబడిన "ఎదుర్కొనుట" అను మాటకు అర్థము వెలుపలికి వెళ్ళి తను చేరవలసిన స్థానమునకు ఆహ్వానించుట. అపోస్తులులకార్యములు 28:15; మత్తయి 25:6; యోహాను 12:13 పోల్చిచూడుము.

**యోహాను 5:28,29 మరియు అ.కార్యములు 24:15 చదువుము.** ఈ భాగములో తేటగా చెప్పబడినది యేమనగా, విశ్వాసులందరు చివరకు క్రీస్తుతో నిత్యత్వమునకు చేర్చబడుచున్నను, అదేసమయములో చనిపోయిన వారందరు కూడా లేపబడుదురు.

**పదునాల్గవ సమావేశము:-**

1 కొరింథీ 15:42-57 చదువుము. ఈ భాగములో శరీర పునరుత్థానము గూర్చి తదుపరి సమాచారము అందించబడినది.

1. పాతిపెట్టబడిన శరీరమునకు మరియు లేపబడిన శరీరమునకును మధ్యగల వ్యత్యాసము ఏమిటి?
2. కడపటి ఆదాము అనగా ఎవరు? ఎందుగురించి అతడు ఇక్కడ తెలియజేయబడెను?
3. మొదటి ఆదాము మరియు రెండవ ఆదామునకు మధ్యగల వ్యత్యాసము ఏమిటి?
4. క్రీస్తు రాకడ సంధర్భముగా భూమిమీద ఇంకనూ సజీవులుగా ఉన్న క్రైస్తవులకు ఏమి జరుగును?
5. ఎందువలన ఈ ఉపదేశము ముఖ్యమైనది?

ఈ విషయము గురించి మరికొంత సమాచారమునకు ఫిలిప్పీ 3:20 వాక్యభాగమును చదువుము.

**మత్తయి 25:31-46 చదువుము.** ఈ భాగము ప్రపంచమునకు జరుగనైయున్న తీర్పును గురించి మనకు వివరించుచున్నది.

మనము క్రియలనుబట్టికాక కేవలము విశ్వాసమును బట్టి మాత్రమే రక్షించబడినట్లయితే (ఎఫెసీ 2:8,9) మరి ఈ వాక్యభాగములో ప్రభువు మాట్లాడుచూ వారి వారి క్రియలను బట్టి సజీవులు రెండు భాగములుగా అనగా గొర్రెలుగా మేకలుగా విభజింపబడినారని ఎందుకు చెప్పెను? ఇక్కడ మనము గమనించవలసినదేమంటే విశ్వాసులుగా తీర్చబడినవారిని వారి స్వాస్థ్యమును అనగా "లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును" తీసికొనుమని యేసు ఆహ్వానించుచున్నాడు.

1. ఈ సజీవుల తీర్పు యొక్క రెండు ఫలితములు ఏమైఉండును?
2. నరకము మొట్టమొదటిగా ఎవరికొరకు ఏర్పాటు చేయబడినది?
3. ఇక్కడ నరకము గురించిన ప్రస్తావన ఎందుకు తీసుకొనిరాబడినది?

**హెబ్రీ 9:27-28 చదువుము.** ఈ తీర్పు అనేది తప్పించుకోలేనిది మరియు చివరిదికూడా అయినప్పుడు మరియు ఈ జీవితము తరువాత రెండవ అవకాశముకూడా లేనప్పుడు దీని గురించి ఎందుకు మనము భయపడుటలేదు?

ముఖ్యముగా "నియమింపబడుట" మరియు "అలాగుననే క్రీస్తు కూడా" అను పదముల యొక్క ప్రాముఖ్యతను గమనించుము.

**2పేతురు 3:9-13 చదువుము.** ఈ భాగము ముఖ్యముగా ఈ ప్రస్తుత లోకము గతించిపోవుటను గూర్చిన సమాచారమును అందిచుచున్నది.

1. ఈ ప్రస్తుత లోకమునకు ఏమి జరుగబోవుచున్నది?
2. ఈ జరుగబోవు వాస్తవమును గురించి మనము ఏమి పాఠములను నేర్చుకొనవలసియున్నది?
3. ఈ ప్రస్తుత ప్రపంచ స్థానములో ఏమి వచ్చుచున్నది?

ఈ వాక్యభాగము మరియు రోమా 8:21 వచనమును ఆధారముగా చేసికొని ఈ ప్రపంచము నాశనము చేయబడిన తరువాత మరల నూతన ప్రపంచము కట్టబడేది పాత ప్రపంచపు శిధిలాలను నూతన పరచుటద్వార మరియు పాత ప్రపంచపు శిధిలాలమీదే తిరిగి కట్టబడుట అని కొంతమంది నమ్ముచున్నారు. గమనించండి, పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమంటే, మన యొక్క నిత్యత్వపు గృహము, క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి అని తెలియపరచుచున్నది గాని, ఖచ్చితముగా పరలోకమని మాత్రము కాదు.

**పదిహేనవ సమావేశము:-**

నరకమును గురించి ప్రత్యేకముగా పరిశుద్ధ గ్రంథములో అంత ఎక్కువగా చెప్పబడలేదు. మనలను సరిపోయినంతగా హెచ్చరించుటకును మరియు మనము ఎన్నడు మన జీవితము నరకములో ముగియబడునట్లు కోరుకొనకుండా ఉండుటకును కావలసినంత విషయము మాత్రము వ్రాయబడినది. నరకముయొక్క బాధలు అనగా ముఖ్యముగా అగ్నిజ్వాలలు మరియు దేవునినుండి వేరగుట అని మాత్రము వర్ణింపబడినది. తప్పించుకొనుటకు వీలులేని విధముగాను మరియు యుగ యుగములకు శాశ్వతముగా ఉండునట్లు ఇది ఏర్పరచబడినది. లూకా 16:23-26 మరియు ప్రకటన 20:10-15 పోల్చుము.

మనయొక్క నిత్యత్వపు జీవితమును గురించి కూడా పరిశుద్ధ గ్రంథములో అంత ఎక్కువగా వివరణలేదు. కారణముమేనగా, మన ప్రస్తుత పరిస్థితిలో ఆ విషయములు గురించి పూర్తిగా అర్థము చేసుకొనుట చాలా కష్టము. ఇది సామాన్యముగా సంతోషకరమైన జీవితముయొక్క అనుభవము మాదిరిగాను మరియు పెండ్లి విందులాగున వర్ణింపబడినది.

**ప్రకటన 21:1-8 చదువుము.** ఈ భాగములో మన పరలోక గృహము దేవుని ప్రజల కొరకు ప్రత్యేకముగా సిద్ధపరచబడిన దేవుని పరిశుద్ధ పట్టణముగా వర్ణింపబడినది.

1. పరలోక జీవితములో ఉన్న రెండు ముఖ్య ఆశీర్వాదకరమైన విషయములేవి? 2,3 వచనములు చదువుము.

2. పరలోక జీవితము ఖచ్చితముగా జరుగునని మనము ఎందుకు నమ్ముచున్నాము?

**ప్రకటన 21:9-22:5 చదువుము.** ఈ భాగములో క్రీస్తుయొక్క నిత్యత్వపు ఇల్లు అనగా సంఘము కొరకైనదాని గురించి తదుపరి వివరణను మనము చూడగలము. అన్ని రకములుగా ఆలోచించినను ఇది కేవలము అక్షరార్థవివరణ మాత్రమే కానక్కరలేదు. మనకు తెలిసిన విషయములతో పోల్చి చూసినట్లయిన ఈ వివరణ మనము ఇప్పుడు విశ్వాసులుగా అనుభవిస్తున్న జీవిత అనుభవాలను మనకు ఇవ్వగలదు.

ఈ భాగములో కనబడుచున్న విలువైన నిర్మాణ వస్తుసముదాయమును మరియు పట్టణ ఆకారమును పరిశీలించిన ఇది దేవుని మహిమను, మనోహరత్వమును మరియు నిత్యజీవిత సంపూరణతను తెలియజేయుచున్నది.

పట్టణముయొక్క తెరువబడిన ద్వారములు దాని నివాసులయొక్క సంపూర్ణ భద్రతను తెలియజేయుచున్నది. వారి సమస్త శత్రువులు శాశ్వతముగా ఓడింపబడినారు.

జీవజలము మరియు జీవవృక్షము, నిత్యము కొనసాగించబడు జీవితమును మరియు అనేక పరలోక సంతోషములనూ చూపించుచున్నవి.

అన్ని ఆశీర్వాదములకంటే అతి ముఖ్యమైనది క్రీస్తు సన్నిధి అక్కడ ఉండుట మరియు ఆయనతో సంపూర్ణ సహవాసము చేయుట కూడా ఇక్కడ వివరించబడినది.

మనము ధ్యానించిన అన్ని ప్రచనములలోను ఈ ప్రవచనము గమ్యముగా ఉంచబడినది మరియు అత్యున్నతమైనది. ముందు చెప్పబడిన ప్రవచనముల నెరవేర్పు మనలో నిరీక్షణను మరియు ఆరోజుకొరకు ఎదురుచూచుటను నింపుచూఉన్నవి. అదేవిధముగా ఈ ప్రవచనముకూడా.

“ఈ సంగతులనుగూర్చి సాక్ష్యమిచ్చువాడు - అవును, త్వరగా వచ్చుచున్నానని చెప్పుచున్నాడు. ప్రభువైన యేసూ, రమ్ము. అమేన్.